# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745



సంపుటి : 01 | సంచిక : 148 | వరంగల్ | మంగళవారం, 24 ఫిబ్రవరి 2026 | పేజీలు : 02


# క్యాబినెట్‌లో కీలక నిర్ణయాలు

**హైదరాబాద్, పాలకుర్తి వాణి:**

- **రూ.1056 కోట్లతో ఉద్యోగుల ఆరోగ్య పథకం**
- **మార్చి 16 నుంచి అసెంబ్లీ సమావేశాలు**

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు తీపి కబురు అందించింది. రూ.1.20 కోట్ల ప్రమాద బీమా అమలు చేయాలని నిర్ణయించింది. పెన్షనర్లకు కూడా వర్తిస్తుంది తెలియజేసింది. మంత్రివర్గ సమావేశం నిర్ణయాలను రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. సహజ మరణానికి 60 ఏళ్ల వరకు పది లక్షల టర్మ్ ఇన్సూరెన్స్, రూ. 1056 కోట్లతో ఉద్యోగుల ఆరోగ్య పథకానికి శ్రీకారం చుట్టామన్నారు. 652 గుర్తింపు పొందిన ప్రైవేటు కార్పొరేట్ ఆసుపత్రుల్లో 1998 వ్యాధులకు నగదు రహిత చికిత్సలు పొందే వెసులుబాటులో కల్పించామన్నారు. అలాగే ప్రభుత్వ ఆధీనంలో మెట్రో రైలు వస్తుందన్నారు. మార్చి 16 నుంచి అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతాయని, 20న బడ్జెట్ ను ప్రవేశపెడతామన్నారు. మంత్రివర్గం సమావేశంలో హైదరాబాద్ పై వరాలు జల్లు కురిపించారు. వైద్య ఆరోగ్యశాఖలో కీలక సంస్కరణలు చేపట్టాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. అన్ని ఆసుపత్రుల నిర్వహణ సమర్థవంతంగా ఉండేలా చర్యలు చేపట్టాలని సమావేశంలో చర్చించింది. ప్రత్యేక కమిటీని సైతం నియమించాలని నిర్ణయం




తీసుకుంది. ప్రభుత్వ నిర్వాహణకు పకడ్బందీగా చేపట్టేందుకు ఆసుపత్రుల్లో మెడికల్ సర్వీస్ ను, అడ్మినిస్ట్రేటివ్ సర్వీసెస్ వేరువేరుగా చేయాలని క్యాబినెట్ నిర్ణయించింది.



# చిల్పూర్ బ్రహ్మోత్సవాలు ప్రారంభం

- **హాజరై అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ దంపతులు**

2లో





# ఘనంగా సేవాలాల్ జయంతి ఉత్సవాలు

**యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డి నృత్య ప్రదర్శన**

పాలకుర్తి టౌన్, పాలకుర్తి వాణి: సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాలను పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించారు. మహరాజ్ చిత్రపటానికి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గిరిజన సోదర సోదరీమణులతో కలిసి శోభాయాత్రలో పాల్గొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా గిరిజన యువత, మహిళలు, పెద్దలు భారీ సంఖ్యలో హాజరై ఉత్సవాలను విజయవంతం చేశారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. సంత్ సేవాలాల్ మహరాజ్ గిరిజన సమాజానికి మార్గదర్శకులు, సమానత్వం, సేవా భావం, ధైర్య సాహసాలకు ప్రతీక అని అన్నారు. ఆయన చూపిన మార్గంలో నడవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. గిరిజనుల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, విద్య, ఉపాధి, సంక్షేమ రంగాల్లో మరిన్ని కార్యక్రమాలు తీసుకువస్తామని హామీ ఇచ్చారు. టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. సంత్ సేవాలాల్ మహరాజ్ ఆశయాలు గిరిజనుల ఐక్యతకు పునాది అని తెలిపారు. గిరిజన



హక్కుల పరిరక్షణలో తమ వంతు కృషి ఎల్లప్పుడూ కొనసాగుతుందని అన్నారు. యువత మహరాజ్ గారి బాటలో నడిచి సమాజాభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. అనంతరం భోగ్ బండార్ కార్యక్రమం నిర్వహించారు. సేవాలాల్ మహారాజ్ కు ప్రత్యేక నైవేద్యం సమర్పించి మహానదాన కార్యక్రమం చేపట్టారు. కమిటీ అధ్యక్షుడు ఆమ్యా నాయక్ ఆధ్వర్యంలో చౌరస్తా వద్ద ప్రత్యేక ప్రదర్శన చేపట్టి ఆటపాటలతో సందడి చేశారు. రాజేష్ నాయక్, సత్యనారాయణ, కుమారస్వామి, గుగులోతు దేవజి, మహేందర్ నాయక్, శ్రీను నాయక్, హతి రామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.







# రోడ్డెక్కిన గిరిజన గురుకులం విద్యార్థులు

- రెండు రోజులుగా దొడ్డు బియ్యంతో భోజనం
- సందర్శించి తనిఖీ చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి
- బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరిక





**పాలకుర్తి, పాలకుర్తి వాణి :** సక్రమంగా ఆహారాన్ని అందించడం లేదంటూ ఆగ్రహానికి గురైన విద్యార్థినీలు రోడ్డెక్కి నిరసన తెలిపారు. జనగామ జిల్లా పాలకుర్తి మండలం గూడూరులో గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో గత రెండు రోజులుగా సన్న బియ్యం భోజనం పెట్టకుండానే దొడ్డు బియ్యం భోజనం పెడుతున్నారు. నాణ్యమైన ఆహారం అందించకపోవడంతో విద్యార్థినీలు రోడ్డెక్కి నిరసన తెలిపారు. ఇంటర్ విద్యార్థులకు మ్యాథ్స్, సైన్స్ టీచర్లు లేకపోవడంతో సిలబస్ పూర్తి కాలేదని, పరీక్షలు సమీపిస్తుండడంతో పరీక్షలు ఎలా వ్రాసి ఉత్తీర్ణులు కావాలనే ఆందోళనలో గిరిజన విద్యార్థినీలు ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు లేక సిలబస్ పూర్తికావడం లేదని అనేక సార్లు ఫిర్యాదులు చేసిన పట్టించుకోవడం లేదని విద్యార్థినిలు తెలిపారు. సమాచారాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి హుటాహుటిన పాఠశాలకు చేరుకొని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని రికార్డులను పరిశీలించారు. పరిసరాలను సందర్శించారు. స్టాక్ రిజిస్టర్ సక్రమంగా లేకపోవడంతో స్వాధీన పరచుకుని స్టేషన్ ఘన్పూర్ ఆర్డీవో డిఎస్ వెంకన్నకు అప్పగించారు. శానిటేషన్ రిజిస్టర్ లేకపోవడంతో శానిటేషన్ నిర్వాహకుడి కాంట్రాక్టర్ ను రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయుల ఖాళీలను డిప్యూటేషన్ ద్వారా భర్తీ చేయాలని జిల్లా కలెక్టర్ ను ఫోన్ లో తెలిపారు. స్టేషన్ ఘన్పూర్ ఆర్డిఓ డిఎస్ వెంకన్న, పాలకుర్తి తాసిల్దార్ సూత్రం సరస్వతి, గూడూరు సర్పంచ్ మాచర్ల స్వరూప పుల్లయ్య, పాలకుర్తి సీఐ వంగాల జానకి రమ్ రెడ్డి, ఎస్సైలు దూలం పవన్ కుమార్, సృజన కుమార్, రాజు, ఉప సర్పంచ్ గుగ్గిళ్ళ కళ్యాణ్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల మధ్య విభేదాలతో నిరసన

గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల మధ్య గత కొంతకాలంగా ఏర్పడిన విభేదాలు విద్యార్థినీలను రోడ్డెక్కించాయని అనుమానాలు నెలకొన్నాయి. గురుకుల పాఠశాలలో గత తొమ్మిది సంవత్సరాలుగా పనిచేస్తున్న ఒక సిబ్బంది తో పాటు మరి కొంతమంది తోడై విద్యార్థినిలను ఆందోళన చేసే విధంగా ఉసిగొలిపారమే ప్రచారం జరుగుతుంది. కొంతమంది సిబ్బంది గురుకుల పాఠశాలలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడడంతో పాఠశాల ప్రిన్సిపాల్ వారిని మందలించిందని సమాచారం. విద్యార్థినిల ఆందోళనల పట్ల ఉన్నత స్థాయి అధికారులు తీసుకునే చర్యలకు ఎవరు బలి అవుతారు వేచి చూడాలి.

# ఎస్సీ, ఎస్టీ కమిషనర్ చైర్మన్ తో గిరిజన విద్యుత్ ఉద్యోగులు

**హనుమకొండ, పాలకుర్తి వాణి:** తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమిషనర్ చైర్మన్ ను కలిశారు గిరిజన విద్యుత్ విద్యుత్ ఉద్యోగుల సంఘం నేతలు. వెంకటయ్యను కలిసి శాలువాతో సత్కరించి పూల బొకే అందజేశారు. ఎస్టి అసోసియేషన్ తరపున సన్మానించి ఉద్యోగుల సమస్యలపై మెమొరాండం ఇవ్వడం అందజేశారు. అదేవిధంగా అసోసియేషన్ డైరీతో పాటు మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ కి డైరీ నీ అందించారు. కార్యక్రమంలో ఎస్టి అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు అజ్మీరా సీతారాం నాయక్, మాజీ ఎంపీ , కంపెనీ గౌరవ అధ్యక్షులు వాలు నాయక్ , కంపెనీ ప్రెసిడెంట్ హర్జీ నాయక్ , కంపెనీ సెక్రటరీ అజ్మీర శ్రీరామ్ నాయక్ , ADE రవి , తారాచంద్, విద్యుత్ ఉద్యోగులు పాల్గొన్నారు.





# చిల్పూర్ బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**చిల్పూరు, పాలకుర్తి వాణి :** గుట్టలోని శ్రీ బుగులు వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో 2026 బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, సతీమణి జడ్పీ సీఈవో మాధురి షాతో కలిసి పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాలు ఆధ్యాత్మిక వైభవంతో, భక్తుల భాగస్వామ్యంతో విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఉత్సవాల సందర్భంగా దేవస్థానానికి విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన మౌలిక సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే దేవస్థానం పరిధిలో భద్రతా ఏర్పాట్లు, పారిశుధ్యం, త్రాగునీరు, రద్దీ నియంత్రణ మరియు ట్రాఫిక్ నిర్వహణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. ఆలయ ఈవో శ్రీమతి లక్ష్మీ ప్రసన్న , ఆలయ అర్చకులు, దేవస్థానం కమిటీ సభ్యులు, ఆలయ అధికారులు భక్తులు పాల్గొన్నారు.

# ప్రజాల సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టండి

### పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత



**జనగామ, పాలకుర్తి వాణి :** జిల్లా లోని వివిధ ప్రాంతాల ప్రజలు ప్రజావాణిలో అందచేసిన ఆర్జీలపై అధికారులు తక్షణమే స్పందించి పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో స్టేషన్ ఘన్‌పూర్ రెవెన్యూ డివిజనల్ అధికారి డి.ఎస్. వెంకన్న తో కలిసి అదనపు కలెక్టర్ ప్రజల వద్ద నుంచి ఆర్జీలను స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. వివిధ సమస్యలపై ప్రజలు అందజేసి, దరఖాస్తులను పరిశీలించి , త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. స్వీకరించిన దరఖాస్తుల పై సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసి అందజేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించడమే ప్రజావాణి యొక్క ముఖ్య ఉద్దేశమని అన్నారు. ప్రజావాణిలో మొత్తం 78 ఆర్జీలు స్వీకరించామని ఆయన తెలిపారు. ప్రజావాణిలో జిల్లా పరిపాలన అధికారి సిహెచ్. శ్రీకాంత్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆర్జీదారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి డిసిపి పరామర్శ

**పాలకుర్తి, పాలకుర్తి వాణి :** జనగామ జిల్లా పాలకుర్తి మండలం ముత్తారం గ్రామంలో సీనియర్ జర్నలిస్ట్, సాక్షి స్టేట్ బ్యూరో రిపోర్టర్ కల్వల మల్లికార్జున్ రెడ్డి మాతృమూర్తి మధురమ్మ ఇటీవల చనిపోయారు. వారి కుటుంబ సభ్యులను సోమవారం జనగామ డిసిపి రాజమహేంద్ర నాయక్ పరామర్శించి ఓదార్చారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341